క్లుప్తంగా

ప్రమాదకర చెట్లను తొలగించండి



వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

రామగుండం: పట్టణంలోని సండే మార్కెట్ ఏరియా, ముబారక్‌నగర్ తదితర కాలనీల్లోని బీ–థర్మల్ జెన్‌కో స్థలాల్లో ప్రమాదకర స్థాయిలో ఉన్న భారీ చెట్లను తొలగించాలని కాలనీవాసులు కోరారు. బీ–థర్మల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.విజేందర్‌కు మంగళవారం వారు వినతిపత్రం అందజేశారు. వృక్షాలు పూర్తిగా ఎండిపోయి ప్రమాదకరంగా ఉన్నాయని, చిన్నపాటి ఈదురుగాలులు వస్తే కుప్పకూలి దాని కింద ఉన్న రేకుల షెడ్లపై పడితే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని వివరించారు. దీనిపై ఎస్ఈ సానుకూలంగా స్పందించి ఎండిపోయిన భారీ చెట్లను తమ సిబ్బందితో తొలగిస్తామని హామీ ఇచ్చారని వారు చెప్పారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఓదెల రాజమౌళి, యూసుఫ్‌ఖాన్, కుర్రం అంజయ్య, పంతం మల్లయ్య, తిరుపతి ఉన్నారు.

మహిళల భద్రతపై అవగాహన

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి కస్తూర్బాగాంధీ విద్యాలయంలో మంగళవారం బాలికలకు షీటీం అవగాహన కల్పించారు. మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ తదితర అంశాలపై జరిగే మోసాల గురించి వివరించారు. వీటితో పాటు ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్ మోసాలు, లోన్‌యాప్స్‌తో వేధింపులు తదితర వాటి బారిన పడితే జరగబోయే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధిస్తే 63039 23700 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. షీటీం ఇన్‌చార్జి ఎస్సై లావణ్య, సభ్యులు స్నేహలత, సురేశ్, మౌనిక, కేజీబీవీ ప్రత్యేకాధికారి కల్పన పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

జ్యోతినగర్: వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని రామగుండం ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో శ్రీభగవతి యూత్ సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా మంగళవారం ఎస్సై, యూత్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. యువత మత్తు పదార్థాలను వీడి సమాజసేవలో భాగస్వాములు కావాలని కోరారు. శ్రీభగవతి యూత్ అధ్యక్షుడు కంకటి రవిగౌడ్, వొల్లాల సురేశ్, సతీశ్, మాజీ కౌన్సిలర్ మామిడాల చంద్రయ్య, కిషన్‌రావు, పరంధాములు, సుమలత, శ్రీలత, కళ్యాణి, సరిత, కవిత, మౌనిక పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతి ప్రదానం



షీల్డుతో విజేత జట్టు

కమాన్‌పూర్: మండల కేంద్రంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న రామన్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. టోర్నమెంట్‌లో పది జట్లు పాల్గొనగా కమాన్‌పూర్, జూలపల్లి జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. కమాన్‌పూర్ జట్టు విన్నర్‌గా, జూలపల్లి జట్టు రన్నర్‌గా నిలిచాయి. విజేతలకు నగదుతో పాటు షీల్డ్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఇనగంటి జగన్నాథరావు, కిషన్‌రెడ్డి, మల్యాల తిరుపతి, గడప కృష్ణమూర్తి, అంబీరు శ్రీనివాస్, రంగు సత్యనారాయణగౌడ్, బొజ్జ సాగర్, నల్లవెల్లి శంకర్, విజయ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కోల్‌సిటీ: నగరపాలక సంస్థలోని 3వ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని కాంగ్రెస్ 3వ డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి మల్లేశ్ కోరారు. నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లోని భరత్‌నగర్ ఏరియా నుంచి మేడిపెల్లి గ్రామం వరకు వీధిదీపాల విద్యుత్ కేబుళ్లు లేవని, వీధిలైట్లు వెలగకపోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. డివిజన్‌లో విద్యుత్ స్తంభాలు వేసిన అధికారులు విద్యుత్ వైర్లు వేయలేదని, అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

మంథని: మున్సిపల్ పరిధిలో తాగునీటి ఎద్దడి మొదలైందని, అధికారులు ముందస్తుగా చర్యలు చేపట్టి సమస్య పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్ కోరారు. మున్సిపల్ పరిధిలోని ఆరోవార్డు బోయిన్‌పేటలో నీటి సమస్య నెలకొందన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా లేదన్నారు. మున్సిపల్ పరిధితో పాటు అనేక గ్రామాల్లో మంచినీటి సమస్య మొదలైందన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రహదారిపై మురుగు పరుగు

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు



రామగుండంలోని ప్రధాన డ్రైనేజీ నుంచి రోడ్డుపై పారుతున్న మురుగు

రామగుండం: పాలకవర్గాలు మారుతున్నా పట్టణంలోని డ్రైనేజీ దుస్థితి మాత్రం మారకపోవడంపై పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ 22వ డివిజన్ పరిధిలోని అంబేడ్కర్ కూడలి నుంచి శ్రీభక్తాంజనేయస్వామి ఆలయం వెళ్లే రహదారి పక్కనున్న ప్రధాన డ్రైనేజీ నాలుగు దశాబ్దాల క్రితం గ్రానైట్‌తో నిర్మించారు. పెరుగుతున్న జనాభా, పెరిగిన గృహ నిర్మాణాలకు అనుగుణంగా నూతన డ్రైనేజీ నిర్మించాల్సిన పాలకవర్గాలు పట్టించుకోవడం లేదు. సోమవారం ఉదయం జేసీబీ సాయంతో బల్దియా పారిశుధ్య కార్మికులు మురుగు నీటిని తొలగించి 24 గంటలు గడవక ముందే గిర్ని గల్లీ వద్ద డ్రైనేజీ నుంచి మురుగు నీరు, బురద పొంగి ఎదురుగా ముబారక్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారి గుండా పారుతోంది. ఇరువైపులా జెన్‌కో క్వార్టర్లలో నివాసముంటున్న ప్రజలు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓపెన్ డ్రైనేజీ నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ నిర్మాణం అంటూ టెండర్ ప్రక్రియ పూర్తయిందంటూ 20ఏళ్లు గడిచింది. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులు తొలగించేలా ప్రజాప్రతినిధులు దృష్టిసారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మల్యాలపల్లి రోడ్డు వద్ద ప్రమాదాల నియంత్రణ చర్యలు



సిమెంట్ గద్దర్లు ఏర్పాటు చేస్తున్న హెచ్‌కేఆర్ సంస్థ, పోలీసులు

రామగుండం: రాజీవ్ రహదారి పక్కనున్న మల్యాలపల్లి సబ్‌స్టేషన్ సమీపంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఆదేశాల మేరకు మంగళవారం రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగంగా హెచ్‌కేఆర్ సంస్థ, రామగుండం పోలీసులు సంయుక్తంగా మల్యాలపల్లి గ్రామ రహదారి వద్ద సిమెంట్ గద్దర్లు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో కేవలం ద్విచక్ర వాహనాలు మాత్రమే యూటర్న్ తీసుకోవడంతో పాటు గ్రామస్తులు గోదావరిఖని, పెద్దపల్లి వైపు వాహనాలు సురక్షితంగా వెళ్లేలా రాజీవ్ రహదారిపై గద్దర్లు ఏర్పాటు చేశారు. రామగుండం సీఐ తంగళ్లపల్లి ప్రవీణ్‌కుమార్, అంతర్గాం, రామగుండం ఎస్సైలు వెంకటస్వామి, సంధ్యారాణి ఉన్నారు.

డైరెక్టర్ 'పా'కు సన్మానం



సన్మానిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

రామగిరి: సింగరేణి సంస్థ నూతన డైరెక్టర్ పాగా బాధ్యతలు చేపట్టిన కొప్పుల వెంకటేశ్వర్లును మంగళవారం ఏఐటీయూసీ నాయకులు సన్మానించారు. కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు వై.వి.రావు, జూపాక రాంచందర్, ఎం.రామచంద్రారెడ్డి, డీటీ రావు, గంగాధర్, సత్యరావు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీనరసింహుని కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులను గ్రామంలోని ప్రధాన ఆలయం నుంచి శోభాయాత్రగా గుట్టపై వెలసిన శ్రీలక్ష్మీనర్సింహుని ఆలయానికి తీసుకువచ్చి, మండపంలో వేదికపై కల్యానం జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ఆర్జీ–3 ఏరియా కన్వీనర్ నియామకం



బాలంకూస్

రామగిరి: ఆర్జీ–3 ఏరియా సింగరేణి షెడ్యూల్ అండ్ షెడ్యూల్ ట్రైబ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్‌గా ఆకునూరి బాలంకూస్‌ను నియమించినట్లు ప్రధాన కార్యదర్శి గంగారపు లింగమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. బాలంకూస్ ఆర్జీ–3 ఏరియా ఓసీపీ–1లో ఈపీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆర్జీ–3 ఏరియాలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకతకు సహకరిస్తూ ఎస్సీ, ఎస్టీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బాలంకూస్ తెలిపారు.

రేషన్‌షాపు ఎదుట పీఎం చిత్రపటం ఏర్పాటు చేయాలి



రేషన్‌షాపు సందర్శనలో కందుల సంధ్యారాణి

రామగుండం: రేషన్‌షాపుల ఎదుట ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటం ఏర్పాటు చేయాలని బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి కోరారు. అంతర్గాం మండల పరిధిలోని పలు రేషన్ షాపులను మంగళవారం ఆమె సందర్శించి సన్నబియ్యం పంపిణీలో అధిక వాటా కేంద్ర ప్రభుత్వం ఇస్తోందని ప్రజలకు వివరించారు. గరీబ్ కల్యాణ్ అన్నయోజన పథకం ద్వారా కరోనా నుంచే పీఎం ఉచితంగా ప్రతీ ఒక్కరికి 5కేజీల బియ్యం పంపిణీ చేస్తోందన్నారు. సన్నబియ్యం పంపిణీకి అయ్యే వ్యయం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటూ రాజకీయ లబ్ధి పొందుతోందని విమర్శించారు. బీజేపీ అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుంటి సుభాష్, బాలసాని సత్యంగౌడ్, మాడ అనిల్‌రెడ్డి, గుడి శంకర్‌రెడ్డి, బధావత్ అనిల్‌నాయక్, మాడ ప్రభాకర్‌రెడ్డి, మట్ట విష్ణురెడ్డి, ఆవుల విజయ్‌పాల్, పసుల రాజశేఖర్‌రెడ్డి, ఆలకుంట మల్లేశ్, కందుల పోశం ఉన్నారు.

టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ

పాలకుర్తి: బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కన్నాల టోల్‌ప్లాజా వద్ద ఫోర్‌లైన్ రహదారిపై మంగళవారం స్థానిక పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్సై స్వామి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సరైన పత్రాలు లేని వాహనదారులతో పాటు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి జరిమానా విధించారు. ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, విధిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై సూచించారు.

సంక్షిప్త వార్తలు

• జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా ఇండిబిల్లి రవీందర్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని టీటీఎస్ అంతర్గాంకు చెందిన ఇండిబిల్లి రవీందర్‌ను అంతర్గాం మండల అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా నియమించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

• నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుల్తానాబాద్: పట్టణంలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ కిషోర్ తెలిపారు. 11కేవీ లైన్లో చెట్లకొమ్మలు తొలగిస్తున్నందున ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పోలీస్‌స్టేషన్ ఏరియా, బస్టాండ్ ఏరియా పూసాల రోడ్డు న్యూపెట్రోల్ బంక్ ఏరియా, గడిమహల్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

• చందాలు వసూలు చేస్తే చర్యలు

రామగుండం: అంబేడ్కర్ జయంతి పేరిట చందాలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వసూలు చేసే వారిపై తాము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆలిండియా అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు తెలిపారు. రామగుండంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆలిండియా అంబేడ్కర్ సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస రాజేశ్ ఉన్నారు.

• ఆలయానికి విరాళం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని రాయపేట సంతాన నాగేంద్ర, ఆంజనేయస్వామి ఆలయం అభివృద్ధి పనులకు వెన్నంపల్లికి చెందిన కాంట్రాక్టర్ జిన్న శ్రీనివాస్‌రెడ్డి సిమెంట్, రాడ్, కంకర విరాళంగా అందించారు. ఆలయంలో ఫ్లోరింగ్ నిర్మాణ పనులను మాజీ జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి మంగళవారం ప్రారంభించారు.

• కూలీల పనిదినాలు పెంచాలి

ఓదెల: గ్రామాల్లో చేపడుతున్న ఉపాధికూలీల పనిదినాలు పెంచాలని ఓదెల ఎంపీడీవో జి.తిరుపతి ఆదేశించారు. ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కార్యదర్శులు, మేటీలతో సమావేశం నిర్వహించారు. ఎంపీవో షబ్బీర్, ఏపీవో రమేశ్ పాల్గొన్నారు.

• పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఓదెల: ఓదెల గ్రామంలో పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ ఆధ్వర్యంలో పేకాటస్థావరంపై దాడిచేసి నలుగురు వ్యక్తులను మంగళవారం అరెస్టు చేశారు. ఎస్సై కథనం ప్రకారం ఓదెల గ్రామశివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి వారి వద్ద నుంచి రూ.4050 తోపాటు నాలుగు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• రైతు సమస్యల పరిష్కారానికి కృషి

జూలపల్లి: ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేస్తామని భారతీయ కిసాన్ సంఘ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆవుల లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో భారతీయ కిసాన్ జిల్లా అడ్‌హక్ కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా జంగిలి రాజయ్య, ఉపాధ్యక్షుడిగా రాజన్న, గన్ను వెంకటరెడ్డి కార్యదర్శిగా, సలహాదారులుగా ఎల్లాల లింగారెడ్డి, యూత్ ప్రముఖ్ నిట్టు శేఖర్, జూలపల్లి మండల అధ్యక్షుడిగా గుర్రం సంపత్, కార్యదర్శిగా జంగం పర్శరాం, ధర్మారం మండల అధ్యక్షుడిగా పాలమాకుల కరుణాకర్ రెడ్డి, కార్యదర్శిగా పెసరి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ప్రచారక్ తాటిపాముల సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొరెడ్డి సంజీవరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

• మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి

మంథని: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలను నిర్వీర్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను పారిశ్రామికవేత్తలుగా చూడాలన్న సంకల్పంతో ముందుకు సాగుతోందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని పుట్టపాక, చల్లపల్లి, అక్కెపల్లి గ్రామాల్లో ఉపాధి పని స్థలాలకు వెళ్లి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

• పూలే జయంతి ఉత్సవ కమిటీ ఖరారు

ధర్మారం: మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవ కమిటీని మంగళవారం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అమరపెల్లి మల్లేశం, ఉపాధ్యక్షులుగా అర్ధవెల్లి రాము, మద్దునాల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కంసాని ఎల్లయ్య, కోశాధికారిగా గుమ్మడి శివకృష్ణ, ప్రచార కార్యదర్శిగా రాచమల్ల సత్యనారాయణ, ఎండీ రఫీని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు దేవి జనార్దన్, బొల్లి స్వామి తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాస్, స్వరూప, ముఖ్య సలహాదారులుగా బాబా, మహేందర్‌యాదవ్, సతీశ్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్లు సూర్యనారాయణ, రాజేశంగౌడ్, నాయకులు రాజలింగయ్య, రాజన్న, మల్లేశం పాల్గొన్నారు.

• ఉపాధిహామీలో ఫొటో యాప్ తొలగించండి

మంథని: ఉపాధిహామీ పనిలో ఫొటో విధానంతో కార్మికులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఆ విధానాన్ని తొలగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్ డిమాండ్ చేశారు. మంథని మండలం మల్లెపల్లిలో మంగళవారం ఉపాధిహామీ పనులను పరిశీలించారు.

భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి



పాదయాత్ర చేస్తున్న నాయకులు

ముత్తారం: భారత రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరు గౌరవించాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. మండలంలోని కేశనపల్లి, మచ్చుపేట, లక్కారంలో జై భీమ్, జైబాపు, జై సంవిధాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, గాదం శ్రీనివాస్, తూటి రఫీ, బియ్యని శివ, బక్కతట్ల వినీత్, సింగనవేన సదయ్య, కోల విజయ్, మేడగోని సతీశ్, తాళ్లపల్లి కుమారస్వామి, రాకేశ్, ఆనంద్, విష్ణు పాల్గొన్నారు.

ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

జ్యోతినగర్: ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ కేంద్ర ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు లేబర్ గేట్ రాజీవ్ రహదారి వద్ద అఖిలభారత నిరసన దినం సందర్భంగా మంగళవారం నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ నాయకులు గుమ్మడి వెంకన్న, గూడూరు వైకుంఠం, లక్ష్మి పాల్గొన్నారు.

సేవాలాల్ ఆశయ సాధనకు కృషి



భోగ్ బండార్‌లో తిరుపతియాదవ్

రామగిరి: సంత్ సేవాలాల్ ఆశయసాధనకు కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్ అన్నారు. పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వకీల్‌పల్లి ప్లాట్స్‌లో గుగులోత్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన భోగ్ బండార్ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, గిరిజనులు, సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆయన పాల్గొన్నారు. బంజారా సంఘం నాయకులు బానోత్ చందునాయక్, మాలోత్ చంద్రయ్య, మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న, నాయకులు తోట చంద్రయ్య, కొరుకొప్పుల తులసీరాం, ఆరెల్లి కొమురయ్య, బర్ల శ్రీనివాస్, కొప్పుల గణపతి, కండె పోచం, ముస్త్యాల శ్రీనివాస్, దాసరి శివ, నవీన్ పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

పదోన్నతి పొందిన అధికారికి సన్మానం



సన్మానిస్తున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: పదోన్నతిపై వెళ్తున్న సీఐఎస్ఎఫ్ కమాండెంట్ యోగేష్‌పర్మర్‌ను మంగళవారం సన్మానించారు. జీఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యోగేష్‌ను సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణలో కమాండెంట్ కృషిని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం గోపాల్‌సింగ్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్‌రావు, కిరణ్‌బాబు, రమేశ్, ఆంజనేయప్రసాద్, అనిల్‌గబాలే, కుమారస్వామి, ధనలక్ష్మిబాయి, మోహన్‌రావు, రవీందర్‌రెడ్డి, వీరారెడ్డి, సాంబశివరావు, భీమా, వరప్రసాద్ పాల్గొన్నారు.

జీడీకే–11వ గని తనిఖీ



గనిలోకి వెళ్తున్న డీఎంఎస్ వెంకన్న

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని జీడీకే–11గనిని మైనింగ్ డీఎంఎస్ బానోతు వెంకన్న మంగళవారం తనిఖీ చేశారు. గనిపై చేరుకున్న డీఎంఎస్ ముందుగా పనిస్థలాల మ్యాప్ పరిశీలించారు. అనంతరం గనిలోకి వెళ్లి పని స్థలాలను పరిశీలించి రక్షణకు సంబంధించిన పలు సూచనలు, సలహాలు చేశారు. గని ఏజెంట్ శ్రీనివాస్, మేనేజర్ మల్లేశం, రక్షణ అధికారి శ్రీ మల్లేశ్, డీవైఎస్ఎస్‌వో హనుమాండ్లు, పిట్ ఇంజినీర్ రాకేశ్ ఉన్నారు.

తాగునీటి ఎద్దడి నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

రామగిరి: వేసవికాలం దృష్ట్యా ఆర్జీ–3 ఏరియాలో తాగునీటి ఎద్దడి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని మంగళవారం సివిల్ జీఎం సూర్యనారాయణ, హెచ్‌ఆర్డీ జీఎం రఘుపతిని ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి కోరారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కొత్తగూడెంలో అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. గోదావరి నది నుంచి మండలంలోని సెంటినరికాలనీకి మంచినీటి పైపులైన్, ఓసీపీ–2 మెయిన్ రోడ్ నుంచి సెంటినరికాలనీ, గోదావరిఖని కోల్ కారిడార్ రోడ్ పనులు పూర్తి చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్పొరేట్ వైస్ ప్రసిడెంట్ పితాంబరం, సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



రామగుండం: ఆందోళన చేస్తున్న కార్మికులు

పెద్దపల్లిరూరల్: పంచాయతీ కార్మికులు, ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు సత్వరమే పరిష్కరించాలని లేదంటే సమ్మెకు దిగుతామని పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు నరేశ్, ఖాజా అన్నారు. ఎండీపీవో శ్రీనివాస్‌కు మంగళవారం వినతిపత్రం అందించారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. నాయకులు ముస్తఫా, లక్ష్మయ్య, శ్రీనివాస్, వంశీ, రాజేశం, తిరుపతి ఉన్నారు.

కార్మికుల ఆందోళన

రామగుండం: పంచాయతీ కార్మికుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) అంతర్గాం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. మండల పరిషత్ సూపరింటెండెంట్ మామిడాల కరుణాకర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలు 19లోగా పరిష్కరించాలని, లేదంటే సమ్మె ప్రారంభిస్తామని పేర్కొన్నారు. జీవో 51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్, మాలెం సురేశ్, పెంద్రు మల్లారెడ్డి, తమ్మనవేణి శంకర్, కొండ పీతాంబర్, రాపోలు విద్యాకర్‌రావు, భీమయ్య, భాగ్య పాల్గొన్నారు.

అసమానతలపై కార్మికలోకం పోరాడాలి

రామగిరి: సమాజంలో కులం, మతం, లింగబేధాల పేరుతో సాగుతున్న సామాజిక వివక్షత, అసమానతలపై కార్మిక వర్గం, సీఐటీయూ నాయకులు పోరాడాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని సెంటినరికాలనీలో మంగళవారం కుమార్ అధ్యక్షతన ఆర్జీ–3 ఏరియా జనరల్ బాడీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీటీ రణదివే, జ్యోతిబాపూలే, అంబేడ్కర్, విమల రణదివే వంటి మహనీయుల పోరాటం స్ఫూర్తితో పోరాటం చేయాలన్నారు. మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, నాయకులు డి.కొమురయ్య, వెంకటేశ్వర్లు, అహ్మద్ పాషా, గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ఇస్రో యువికా'కు విద్యార్థినుల ఎంపిక



సాత్విక, రాగినేడు జెడ్పీహైస్కూల్



సిరివెన్నెల, రాగినేడు జెడ్పీ హైస్కూల్



సాయివర్షిత, కన్నాల, జెడ్పీహైస్కూల్

పెద్దపల్లిరూరల్: భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్వహించే యువశాస్త్రవేత్త కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా నుంచి ముగ్గురు విద్యార్థినులు ఎంపికయ్యారు. ఇందులో పెద్దపల్లి మండలం రాగినేడు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన సాత్విక, సిరివెన్నెల, కన్నాల జెడ్పీ హైస్కూల్‌కు చెందిన సాయివర్షిత ఉన్నారు. రాష్ట్రం నుంచి 12మంది విద్యార్థులు ఎంపిక కాగా.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఎంపికైన ముగ్గురు విద్యార్థులు జిల్లాకు చెందిన వారే కావడం విశేషం. ఇస్రో ఏటా యువశాస్త్రవేత్త కార్యక్రమం నిర్వహిస్తోంది. గతేడాది పెద్దపల్లి మండలం రాగినేడు జెడ్పీహైస్కూల్‌కు చెందిన రంగు కీర్తన ఎంపిక కాగా, ఈ ఏడాది అదే పాఠశాలకు ఇద్దరు విద్యార్థినులు, కన్నాలకు చెందిన మరో విద్యార్థిని ఎంపిక కావడంపై డీఈవో మాధవితో పాటు సమన్వయకర్త పీఎం షేక్, మల్లేశ్, కవిత, అజీం, ఎంఈవో సురేందర్‌కుమార్, విమల, హెచ్‌ఎం ఆగయ్య, కమలాకర్‌రావు గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. మే నెలలో ఇస్రోకు చెందిన ఏడు పరిశోధనా కేంద్రాల్లో అంతరిక్ష సాంకేతికత, అనువర్తనాలపై రెండు వారాల పాటు రెసిడెన్షియల్ పాల్గొంటారని డీఈవో వివరించారు.

రామదండు నూతన కార్యవర్గం



జలపతిరెడ్డి

జూలపల్లి: మండల కేంద్రంలో రామదండు నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కొంజెర్ల వెంకటయ్య, అధ్యక్షుడిగా లోక జలపతిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా బండి రాజయ్య, మెండె మల్లేశం, కోశాధికారిగా అమరగాని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శిగా కనపర్తి భానుచందర్, సహాయ కార్యదర్శిగా పొలగాని సతీశ్, సలహాదారులుగా నాడెం శ్రీధర్, మేర శ్రీనివాస్, లోక రవీందర్‌రెడ్డి, బండి స్వామి, వేణు, విద్యాసాగర్, కనుకయ్య, కనపర్తి రాజేశ్, కొండ సత్యం, ఉపేందర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

కాల్వశ్రీరాంపూర్: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి అన్నారు. కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వరిధాన్యం మార్కెట్లోకి రానున్న సందర్భంగా డైరెక్టర్లు రైతులకు అందుబాటులో ఉండి సకాలంలో కాంటాలు పూర్తి చేసేందుకు సభ్యులు సమష్టిగా కృషి చేయాలని చైర్మన్ కోరారు. ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పత్రీజీ ప్రతినిధి రత్నమాల అన్నారు. సర్వసభ్య సమావేశం అనంతరం ఆమె కార్యవర్గంతో మెడిటేషన్ చేయించారు. వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, కార్యదర్శి ప్రేంకుమార్, డైరెక్టర్లు పాల్గొన్నారు.